ప్రాక్టికల్స్ లో హెల్పింగ్ ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీలను అరికట్టండి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా పరిధిలో గజపతినగరంలో ఉన్న బాలాజీ, శ్రీనారాయణ ఐటిఐ కాలేజ్ యాజమాన్యం విద్యార్థుల వద్ద నుండి ప్రాక్టికల్స్ పేరు తో 2000 నుండి 3000 వరకు అక్రమంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులతో ఎటువంటి ప్రాక్టికల్స్ చేయించకుండా మోసం చేస్తున్న కాలేజీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకుని శ్రీనారాయణ ఐటిఐ కాలేజ్ సెంటర్ ను రద్దుచేసి. ఆ కాలేజ్ గుర్తింపు పూర్తిగా రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అమర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎన్.నాగభూషణం మాట్లాడుతూ బాలాజీ ఐటిఐ,శ్రీనారాయణ ఐటిఐ, కాలేజ్ బోర్డులు పెట్టుకుని. ఆయా కాలేజీలో ఎటువంటి ఫ్యాకల్టీ సదుపాయం లేకపోయినాఏటువంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా. విద్యార్థులను మోసం చేస్తూ ఐటిఐ సీట్లు మొత్తాన్ని ఫిలప్ చేసుకుని. విద్యార్థులకు నాణ్యమైనటువంటి విద్యను అందించకుండా విద్యార్థులను మోసం చేయడం అన్యాయం అన్నారు. అంతేకాకుండా శ్రీ నారాయణ ఐటిఐ కాలేజ్ పేరుతో సెల్ఫ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకుని. బయట ప్రాంతాల నుండి సుమారు పది ఐటిఐ కాలేజీలో శ్రీ నారాయణ ఐటిఐ సెంటర్లోనే ప్రాక్టికల్స్. సిబిటి ఎగ్జామ్స్ పరీక్షలు రాస్తూ ఉంటాయని,ఇదే అదునుగా ఆయా కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థుల నుండి అధిక మొత్తంలో హెల్పింగ్ ఫీజు పేరుతో ఫీజుల దందా కొనసాగిస్తూ అందులో అధికమొత్తంలో శ్రీ నారాయణ ఐటిఐ కాలేజ్ యాజమా న్యానికి అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ఐటిఐ కాలేజీలకు సెల్ఫ్ సెంటర్లను తక్షణమే రద్దు చేయాలని. ఫ్యాకల్టీ లేని మౌలిక సదుపాయాలు లేని కాలేజీలపై సమగ్ర విచారణ జరిపి వాటిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాక్టికల్స్ పేరుతో అక్రమ ఫీజులు వసూలు చేసుకుని విద్యార్థులకు ఎటువంటి ప్రాక్టికల్స్ జరపకుండా ఇంత అన్యాయం చేస్తుంటే అధికారులు పర్యవేక్షణ లేకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు శ్రీ నారాయణ ఐటిఐ కాలేజీ పై చర్యలు తీసుకోకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్గా అయా కళాశాలల ముందు నిరసనలకు చేపడతామని సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి గౌరీ శంకర్, వాసు, వికాష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

వై.యస్.ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: దివంగత మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా రైతు దినోత్సవం జరుపుకుంటు న్నామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. నేడు రాష్ట్ర రైతు దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గంలో 52 అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లను వర్చువల్ గా ప్రారంభించగా బొబ్బిలి పట్టణంలో 68.4లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను స్థానిక ఎమ్మెల్యే శంబంగి ముఖ్యఅతిథిగా హాజరై పశుసంవర్ధక శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు,ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాల నాయుడు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణ, గోలగాన రమాదేవి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, బాడంగి మండల జడ్పిటిసి పెద్దింటి రామారావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెంటు పార్వతి,వార్డు కౌన్సిలర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, పశుసంవర్ధక శాఖ అధికారులు,వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత జనసేన తో సాధ్యం

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలో వెల్దురు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న స్త్రీలని లోకంమాధవి కలసి వారితో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి వచ్చాక రాష్ట్రం అధోగతి పాలయ్యిందని. పేదవాడు పన్నుల భారంతో ఇబ్బందులు పడుతున్నారని. పేద వాడి సొంతింటి కల ఈ ప్రభుత్వంలో నెరవేరేలా కనిపించలేదని, పరిశ్రమలను తీసుకొని రాకుండా వైసీపీ అడ్డుకట్ట వేస్తున్నారని పేదవాడి ఆదాయం పెంచే మార్గాలు వనరులు గురించి ఆలోచించకుండా వైసీపీ నాయకుల వ్యక్తిగత స్వలాభాల కోసమే ఆలోచించుకుంటూ పేద ప్రజలను ఇంకా అంధకారంలోకి నెట్టేస్తున్నారని అన్నారు జనసేన అధికారంలోకి వస్తే అవినీతి జరగకుండా, పారదర్శకంగా పాలన అంటే ఏంటో చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా నాయకులు ఈ లోకం ప్రసాద్ , మత్స్యకార విభాగ కార్యదర్శి కారి అప్పలరాజు, మండలం నాయకులు జమ్మిరాజు రాజు,బాసి దుర్గ, గుడివాడ శేఖర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ రోలర్ స్కేటింగ్ పోటీలకు కార్తీక శరణ్య

విశాలాంధ్ర-భోగాపురం: రోలర్ స్కేటింగ్‌లో మండలంలో దల్లిపేట పంచాయతీ బొల్లింకలపాలెం గ్రామానికి చెందిన కార్తీక శరణ్య మెరిసింది. ఆగస్టు నెల 18 నుండి 22 వరకు క్వీన్స్‌ల్యాండ్, ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు బొల్లెంకుల కార్తీక శరణ్య ఎంపిక అయింది. ఇటీవల చండీగఢ్, మొహాలీలో జూన్ నెల 24 నుండి 25 వరకు జరిగిన సెలక్షన్‌లో పాల్గొని అంతర్జాతీయ పోటీలో చోటు దక్కించుకుంది. ఇప్పటి వరకు జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో 30 పతకాలు గెలుపొందిన శరణ్య ప్రస్తుతం శ్రీ సత్యసాయి విద్యావిహార్ స్కూల్లో 7వ తరగతి చదువుతుంది. ప్రస్థుతం కోచ్‌లు సత్యనారాయణ, చిట్టిబాబు దగ్గర శిక్షణ పొందు తుంది. తల్లిదండ్రులు అప్పన్నరెడ్డి, రత్న కుమారి, ఆమెకు స్కేటింగ్ పట్ల ఉన్నా ఆసక్తిని గుర్తించి అవసరమైన సధుపాయాలు కల్పిస్తున్నారు. విశాఖపట్నం, శివాజీపార్క్‌లో రింక్‌లో వారి ప్రోత్సాహంతో శిక్షకులు సత్యనారాయణ, చిట్టిబాబు పర్యవేక్షణలో నైపుణ్యాలు పెంచుకుంది. ఫ్రీస్టైల్, డ్యాన్స్,ఇన్లైన్ షో గ్రూప్ తథితర విభాగాల్లో ప్రత్యర్థులను ఓడిస్తు పతకాలు సాధిస్తోంది.

పేదల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ఆర్ పాలన

జీసీసీ చైర్‌పర్సన్ డా. శోభా స్వాతిరాణి

100 మంది మహిళా రైతులకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం: అపర భగీరథుడుగా పేరొందిన వైఎస్. రాజశేఖర్ రెడ్డి తన పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో పేద, బడుగుల అభ్యున్నతి కోసం ఎంతో పరితపించారని గిరిజన సహకార సంస్థ చెయిర్ పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి అన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్ గొప్ప మానవతావాదన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ని శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ రైతు దినోత్సవం గా జరుపుతున్న సందర్భంగా గిరిజన సహకార సంస్థ చెయిర్ పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి గుల్లిపల్లి గణేష్ దంపతుల అధ్వర్యంలో 200 మంది మహిళారైతులకు చీరలు పంపిణీ చేయటం జరిగింది.

జాతీయ విద్యా విధానమే దేశ అభివృద్ధికి సాధనం : ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం (సిటీయు)లో శనివారం జరిగిన ఎన్ఇపి 2020 పై జరిగిన విలేకరుల సమావేశంలో వీసీ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని మాట్లాడుతూ విద్యా వ్యవస్థని గాడి లో పెట్టడానికి, మాతృ భాష వినియోగం పెంచడానికి, విద్యార్థికి అనుకూలమైన విధానంలో చదువుకొని అతనిని ప్రయోజకుని చెయ్యడానికి ఈ జాతీయ విద్యా విధానం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఫోర్ట్ సిటీ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రహానే ఖాన్ మాట్లాడుతూ ప్రాధమిక, ప్రధమికోన్నత విద్యా బలోపేతం కావలసి ఉందని దానికి కొంత సిలబస్ ని పునఃపరిశీలించ వలసిన అవసరం ఉందని ఇది మరింత సమర్థంగా ఉండాలని తెలిపారు. సత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్. మజ్జి శశిభూషణ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి కల్పించే విధంగా అలాగే ప్రస్తుత సమాజ అవసరాలని తీర్చేవిధంగా తయారు చెయ్యవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. అనంతరం విశ్వ విద్యాలయం భూమి అప్పగింత జరిగిందని త్వరలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి, కేంద్ర విద్యా వ్యవహారాల మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ల చేతుల మీదుగా త్వరలోనే భూమి పూజ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎస్‌విఎస్ సూర్యనారాయణ డాక్టర్ ఇప్పిలి తారకేశ్వర రావు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నేత వైఎస్సార్

జయంతి వేడుకల్లో మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి అని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారా యణ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు, ఇతర నేతలతో కలిసి ఆయన శనివారం జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సి.ఎం.ఆర్. జంక్షన్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాల గురించి మంత్రి బొత్స వివరించారు. మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ పాలన మాదిరిగానే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ప్రభుత్వం కూడా తీవ్ర కృషి చేస్తోందని గుర్తు చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి రోజున ఇటు నగరంలో.. అటు రాష్ట్రంలో మంచి పనులు చేపట్టామని రైతు దినోత్సవాన్ని.. నగరంలో చేపట్టిన శంకుస్థాపన మహోత్సవాలను ఉద్దేశించి మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, స్థానిక నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : ప్రజల గుండెల్లో కొలువైన వ్యక్తి, పేదల ఆశాదీపం దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు లు కొనియాడారు. చీపురుపల్లి లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకల్లో పాల్గొన్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనువాస రావు పాల్గొన్నారు. వీరితో పాటూ విజయనగరం జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి మండల వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనువాస నాయుడు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు,ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్సీ రఘురాజు, నాయకులు

శృంగవరపుకోట : మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైసీపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట దేవిగుడి జంక్షన్, శ్రీనివాసా థియేటర్ వద్ద గల వై.ఎస్.ఆర్ విగ్రహాలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ మహానేత రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు వలన తెలుగు రాష్ట్రాలోని పేదలు, మధ్య తరగతి ప్రజలు, రైతుల గుండెల్లో చిరస్థాయిగా, అమరుడుగా వైఎస్సార్ నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్. వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు, ఎస్.కోట ఉప సర్పంచ్ మోపాడ కుమార్, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్‌కు ఎమ్మెల్యే శంబంగి ఘన నివాళి

బొబ్బిలి : కీర్తిశేషులు,స్వర్గీయ దివంగత వై.యస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణంలో అమ్మిగారి కోనేరు వద్ద ఉన్న వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలో గల పలువురు చిన్నారులకు నోట్ పుస్తకాలు,పెన్నులు ఆయన పంపిణీ చేశారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్వర్గీయ వై.యస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే శంబంగి పూల మాలలు వేసి నివాళులర్పించి కేకును ఆయన చేతులమీదుగా కటింగ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, వైస్ చైర్మన్ గోలగాని రమాదేవి, బుడా చైర్మన్ ఇంటి పార్వతి,గోపాలరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు,తూముల భాస్కరరావు, కౌన్సిలర్లు, మండల జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, కో ఆప్షన్ సభ్యులు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మి అప్పలనాయుడు, వంగపండు శ్రీరాములు నాయుడు,వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోగులకు పండ్లు పంపిణీ

గజపతినగరం : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని శనివారం గజపతినగరం వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అప్పల నరసయ్య రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుల గార తవుడు త్రినాధరావు బూడి వెంకటరావు కరణం ఆదినారాయణ మండల సురేష్ కర్రి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడ : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వజయంతి వేడుకలు కొటారుపల్లి పల్లి కూడలి గంట్యాడ పీహెచ్‌సీలో ఘనంగా జరిగాయి. కొటారపల్లి కూడలిలో వైయస్సార్ విగ్రహానికి మండల వైయస్సార్ నాయకులు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు పీరుబండి జైహింద్ కుమార్, జడ్పిటిసి వర్రి నరసింహమూర్తి, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు వైయస్సార్ నాయకులు నారాయణ మూర్తి రాజు లచ్చిరెడ్డి కృష్ణ రంది రాము నాయుడు కోడెల ముత్యాల నాయుడుపూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు స్వీట్స్ పండ్లను అందజేశారు. పేదరికం వల్ల ఏ ఒక్కరు చదువులకు దూరం కారాదని ఫీజు రియంబర్స్మెంట్ పథకానికి రూపకల్పన చేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.

భోగాపురం : అన్నార్తుల గుండెల్లో నిరంతరం వెలిగే అరుణ కిరణం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే బడ్డుకొండ అన్నారు. భోగాపురంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద, వ్యవసాయ పరపతి సంఘం వద్ద ఉన్న వైఎస్ ఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే అప్పలనాయుడు, కందుల రఘుబాబు, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ జీవితంలో ఒడిదుడుకులనెదుర్కొని విజయకేతనంతో నిటారుగా నిలబడిన ధైర్యశాలి అని కొనియాడారు. తండ్రి బాటలోనే అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, కొమ్మూరు సుభూషణ రావు, పడాల భాను ప్రకాష్, పడాల శ్రీనివాసరావు, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లిమర్ల: దివంగత ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోయాయని వైసిపి మండల కన్వీనర్ చనమల్లు వెంకటరమణ వెల్లడించారు. నెల్లిమర్ల మొయిద జంక్షన్ లో వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, నగరపంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, నగరపంచాయతీ వైసిపి కన్వీనర్ చిక్కాల సాంబశివరావు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చనమల్లు వెంకటరమణ భారీ కేక్ కట్ చేశారు. స్థానిక సిహెచ్ సిలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, మద్దిల వాసు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భారీజనాలమధ్య రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యాలయాల సముదాయానికి ఎదురుగా, ఆర్టీసి కాంప్లెక్స్ కు దగ్గరలో ప్రధాన కూడలి వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 10అడుగుల విగ్రహావిష్కరణను భారీజనాలమధ్య రాష్ట్ర ఉప-ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు పార్వతీపురం ఎమ్మెల్యే అలజింగి జోగారావులు చేపట్టారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో శనివారంనాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన విగ్రహానికి గజమాలను వేసి నివాళులర్పించారు. ఉమ్మడిరాష్ట్రానికి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలను, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను వారంతా కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను వివరించారు. కార్యక్రమంలో నియోజక పరిశీలకులు శోభా హైమావతి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వాకాడ నాగేశ్వరరావు,పార్వతీపురం నియోజక వర్గంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే జోగారావు పెద్దఎత్తున జనసమీకరణ చేయడంతో ఆరువేల మందికి పైగా జనాలు తరలిరావడంతో వచ్చిననేతలు ఆశ్చర్యపోయారు. ఆవిష్కరనంతరం ఒక్కసారి వర్షంరావడంతో రాజశేఖరరెడ్డి కార్యక్రమం అంతేనే వరుణ దేవుడు ఆశీస్సుల ఉంటాయని అక్కడనేతలు, అభిమానులు, కార్యకర్తలు అనుకోవడం గమనార్హం.

వైయస్ఆర్ అగ్రిటెస్ట్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రైతన్నల కలలు వైకాపాతోనే సాధ్యమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వైయస్సార్ అగ్రి టెస్ట్ ల్యాబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండవ దశలో నిర్మించినటువంటి 52 అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గంలో వర్చువల్‌గా ప్రారంభం చేశారన్నారు. పార్వతీపురం నియోజక వర్గం లో 68.4లక్షల రూపాయలు నా బార్డ్, ఆర్కే.వీ.వై నిధులతో నిర్మించడం జరిగిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ రైతు భరోసా, ఉచిత పంట భీమా, రైతు భరోసా కేంద్రాలు ద్వారా నేరుగా రైతుల వద్దనే రైతులు అవసరమైన విత్తనాల, ఎరువులు పంపిణీ మొదలు పంట అమ్ముకునే స్థాయి వరకు ప్రతి దశలోను రైతులకు తోడు నీడగా నిలిచి వారికి అన్ని విధాలుగా సహాయ సహకా రాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ మరడాన భాగ్యశ్రీ, మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి జడ్పిటిసి సభ్యులు బలగరావతమ్మ ఎంపీపీ మజ్జి శోభారాణి, పార్వతిపురం పురపాలక సంఘం వైస్ చైర్మన్ యిండుపూరు గుణేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు అగ్రికల్చర్ ఏడి, మూడు మండలాలు ఏవోలు, విఏఏలు, వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

జంఝావతి ప్రాజెక్టు సాధనకై 13న జరిగే సదస్సును జయప్రదం చేయండి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నాలుగవ రోజుకు చేరిన జీపుజాత శనివారం పార్వతీపురం మండలం వెంకంపేట, చిన బొండపల్లి, ఎంఆర్ నగరం, సంగంవలస మీదు గా తాళ్ళబురిడి, పుట్టూరు తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటివరకు నిలిచిపోయిన ప్రాజెక్టు పనులు చేపట్టటం మరియు కాలువలు తవ్వించడంతో ఆయకట్టు రైతులలో నీరు వస్తాదనే ఆశలు చిగురించాయని, ఒడిషా ప్రభుత్వం తమ భూములు, కొన్ని గ్రామాలు, ప్రజలు నిర్వాసితులు అవుతారని ఆ ప్రభుత్వం అభ్యంతరం చెప్పడంతో తాత్కాలికంగా రబ్బరు డ్యాం ఏర్పాటు చేసి సుమారు 9,000 ఎకరాలకు సాగునీరు ఇవ్వడానికి ఏర్పాటు చేశారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు గుర్తు చేశారు. ఆయన అకాల మరణం ఆయకట్టు రైతులకు శాపంగా మారిందని అన్నారు. తదుపరి ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఈ ప్రాంతం వచ్చినప్పుడు అధికారంలోకి వస్తే తక్షణమే ఒడిషా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు ఇస్తానని హామీ ఇచ్చి నప్పటికి నేటి కూడా కనీసం ఎటువంటి చర్యలు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడు పాలక, ప్రతిపక్షాలు ఈ ప్రాంత రైతులని మోసగిస్తూనే వస్తున్నారని దీనిపై రాజకీయాలకతీతంగా రైతులు యావన్మంది కదలాలని ఈనెల 13న పార్వతీపురంలో ఎన్జీవో కార్యాలయం వద్ద జరుగు కార్యాచరణ సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు పనులు పూర్తయ్యేంత వరకు ఉద్యమాన్ని చేపట్టాల్సిందని దానికి రాజకీయాలకు అతీతంగా కలిసొచ్చే వారందరితో పోరాట కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు జాతాలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం వాలే సాగు సాయం ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, కేరళ తరహా రుణ ఉపశమన చర్యలు చేపట్టాలని పార్వతీపురం మండలంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చందక కేశవరావు, పాలవలస రామినాయుడు, వెలమల సత్యనారాయణ పై గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మన్యంలో విత్తనాల పండుగ

విశాలాంధ్ర-సీతంపేట. మన్యంలో విత్తనాల పండుగ రోలు గుడ్డు గ్రామంలో ఆర్ట్స్ సంస్థ వారు నిర్వహించారు. కార్యక్రమంలో నూక సన్యాసిరావు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆదివాసి ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు అందులో ముఖ్యంగా అటవీ హక్కుల చట్టం అమలు, అదేవిధంగా ఆదివాసి ప్రాంతాల రోడ్డు సదుపాయాలను కల్పించడం, అలాగే 30 సంవత్సరాలుగా ఆర్ట్స్ సంస్థ ఆదివాసి ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చైతన్యవంతంగా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా రైతు దినోత్సవ సందర్భంగా రైతులకు పండించిన పంటను మార్కెటింగ్ చేసుకున్నందుకు రైతు ఉత్పత్తిదారుల కంపెనీల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విత్తనాల పండుగ ద్వారా ఆదివాసి సాంప్రదాయాలను పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ సేపాని నీల వేణి, సీనియర్ శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం ఆమదా లవలస వారు మాట్లాడుతూ రైతులందరూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకొని చిరుధాన్యాలను పెంపొందించుకొని రైతులు లాభాలు పొందాలని శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఎన్నో రైతు సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో పేడాడ జై శ్రీ మండల ఉద్యాన శాఖ అధికారి, స్థానిక సర్పంచ్ సింహాచలం, రైతు ఉత్పత్తుల కంపెనీల సీఈఓను బి శంకర్రావు. రవీంద్రనాథ్ బట్లు ఏ గణేష్ సీఈవో వన సహజ ఉత్పత్తిదారుల కంపెనీ శ్రీ గణేష్ జడ్ బి ఎల్ ఎఫ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర-కురుపాం: అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ సూచించారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నూతనంగా నిర్మించిన అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా నాబార్డ్ నిధులు 92లక్షల రూపాయల తో నిర్మించి ఏర్పాటు చేసిన అగ్రీకల్చర్, వెటర్నరీ ల్యాబ్, సీడ్ ప్రోసెసింగ్ యూనిట్ లను పరిశీలించి వివరాలు ఎడిఎ ఆశాజ్యోతి ని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు మేలు చేయాలనే సదుద్దేశంతో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా విలువైన సేవలు అందించాలని ఆదేశించారు. గిరిజన రైతులు మేలు జాతి విత్తనాలు సీజన్లు వారీగా విలువైన సమాచారం అందజేసి ఏజెన్సీ పంటల అభివృద్ధికి అధిక దిగుబడి సాధనకు దోహదపడేల ఉండాలని సూచించారు. రైతు పక్షపాతి ప్రభుత్వం గుర్తింపు పొందిన వైసీపీ అత్యంత మేలు చేసే అగ్రికల్చర్ టెస్టింగ్ ల్యాబ్ లను గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి. పద్మావతి, జడ్పీటీసీసుజాత,జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ షేక్. నిషార్, సర్పంచ్ సుజాత ,ఎఎంసి మాజీ చైర్మన్ ఎస్.వెంకటరావు, మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి ,ఎంపీటీసీలు సంతోషి, బంగారు నాయుడు, స్వామి యాజులు, ఉపసర్పంచి షేక్ ఆదిల్, నాయకులు శెట్టి. నాగేశ్వరరావు తదితర్లు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

పెదమేరంగి కూడలిలో నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ ,జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు

విశాలాంధ్ర-కురుపాం: దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ, వైసీపీ జిల్లా అద్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పెదమేరంగి కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి వైఎస్సార్ సేవలు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి పాలనలో పేదలకు అందిన సంక్షేమ పథకాలు ఆయనను పేదల పెన్నిధిని చేశాయని అన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు. గుమ్మలక్ష్మీపురం మండలం కీసర-డోలుకోన బిటి రహదారి నిర్మాణ పనులు ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ ప్రారంభించారు. గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఆద్వర్యంలో నలబై లక్షలతో ఈ రహదారి నిర్మాణం పూర్తి చేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.ధీనమయ్య ,వైస్ ఎంపీపీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మక్కువ: మండలంలో కేంద్రంలో స్థానిక వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయం నందు మక్కువ వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మావూడి రంగునాయుడు ఆధ్వర్యంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కార్యకర్తలు నాయకులు నడుమ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగునాయుడు మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ మక్కువ మండలం ఎంతో రుణపడి ఉందని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జిల్లా మంత్రులు బొత్స సత్యనారాయణ, శత్రుచర్ల విజయరామరాజు, కేంద్రమంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ సహకారంతో ఆనాడు మండల పరిషత్ అధ్యక్షులుగా ఉన్న మావూడి శ్రీనివాసరావు మన మండలానికి కొన్ని వందల కోట్లు నిధులు మంజూరు చేయించి మక్కువ మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపించారని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంలోనే అభివృద్ధికి అడ్రస్ గా నిలిచిన మావూడి సోదరుల ని ప్రజలందరూ చెప్పుకునేవారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైయస్ఆర్ ...

ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర



విశాలాంధ్ర-సాలూరు రూరల్: దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం పట్టణంలో వైకాపా నాయకులు ఘనంగా నిర్వహించారు. బోసుబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఉపముఖ్యమంత్రి రాజన్నదొర నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఎంతోమేలు చేకూర్చాయన్నారు.ఆయన ఒఅలన స్వర్ణయుగ మని కొనియాడారు. ప్రస్తుతం వైకాపా ప్రభుత్వం రాజశేఖరరెడ్డి ఆశయాలకు అనుగుణంగా ప్రజా శ్రేయస్సే పరమావధిగా పాలన కొనసాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్‌చైర్మన్‌లు జరజాపు.దీప్తి, వంగపండు. అప్పల నాయుడు, వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్,ఎఎంసి చైర్ పర్సన్ దండి అనంతకుమారి, వైకాపా నాయకులు దండి శ్రీనివాసరావు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

పైడితల్లి ఆలయ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టండి

- ఆలయ ఈవో, అధికారులను ఆదేశించిన మంత్రి బొత్స

- డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి, కార్యవర్గ సభ్యులతో కలిసి ఆలయ పరిసరాల పరిశీలన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీ పైడితల్లి ఆలయ అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా మొదలు పెట్టాలని, సంబంధిత సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆలయ ఈఓను ఆదేశించారు. ప్రస్తుత ఆలయానికి ఇరువైపులా ఉన్న భవనాలను త్వరగా తొలగించాలని సూచించారు. ఆర్థిక లావాదేవీలు ఇంకా ఏమైనా ఉంటే పూర్తి చేసేయాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఇరువైపులా భవనాలు కలిగిన వ్యక్తులతో మంత్రి మాట్లాడారు. అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు.

సరికొత్త వాతావరణంలో మళ్ళీ వచ్చే సిరిమానోత్సవం

మరొక వారం రోజుల్లో భవనాల తొలగింపు పనులు చేపడతామని, ఆ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని మంత్రి బొత్స పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులుగా వచ్చే ఏడాది సిరిమాను ఉత్సవ సమయానికి అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సరికొత్త ఆహ్లాదకర వాతావరణంలో.. నూతన ప్రాంగణంలో వచ్చే ఏడాది పండగ జరుపుకుందామని మంత్రి పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, ఆలయ ఈవో సుధారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నర్సిపురంలో ఐఆర్ పిడబ్ల్యుఏ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం

విశాలాంధ్ర- పార్వతీ పురం: మండలంలోని నరిసిపురం మండల ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు వారి సౌజన్యంతో పార్వతీ పురం ఐఆర్ పిడబ్ల్యుఏ సంస్థ ఆధ్వర్యం లో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిజయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జోగారావుచే ఔషధ, పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్టేట్ బయోడైవర్సిటీ బోర్డ్ రీజనల్ కోఆర్డినేటర్, రిటైర్డ్ డిఎఫ్ఓ జానకిరావు, ఐఆర్ పిడబ్లుఏ డైరెక్టరు పికె ప్రకాష్‌లు కార్యక్రమ ఆవశ్యకతను వివరించారు. రైతు దినోత్సవం పర్యావరణ పరిర క్షణ మొక్కలు పెంపకం అనేక అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన అరుగురు విద్యార్థినీ, విద్యార్థులకు ఎమ్మెల్యే అలజంగి జోగారావు చే బహుమతులు ప్రదానం చేశారు. ఎమ్మెల్యే జోగారావును సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి, స్థానిక పంచాయతీ సెక్రెటరీ, వాలంటీర్లు, మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఐఆర్ పి డ బ్లుఏ సలహా దారు పట్నాయక్ సిబ్బంది జానీ, దయ, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జలాసన ప్రదర్శనను తిలకిద్దాం.. రండి!

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: విజయనగరం నియోజకవర్గంలో అటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమ ప్రాధాన్యంగా అమలు చేస్తూనే.. మరోవైపు ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం నిరంతరం తపిస్తున్న ఏపీ శాసనసభ ఉప సభాపతి, స్థానిక శాసనసభ్యులు కోలగట్ల వీరభద్ర స్వామి మరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారని వైసీపీ యువజన విద్యార్థి, విభాగం నాయకులు వెల్లడించారు. కంటోన్మెంట్ లోని ఆక్వా స్విమ్మింగ్ పూల్ వద్ద శనివారం విలేకరులతో యువజన విభాగం సీనియర్ నాయకులు జి. ఈశ్వర్ కౌశిక్, జిల్లా అధ్యక్షులు సంగంరెడ్డి బంగారు నాయుడు, నగర అధ్యక్షులు అల్లు చాణక్య, విద్యార్థి విభాగం నాయకులు కె.లక్ష్మణ మాట్లాడారు. ఈనెల 11న జాతీయ స్విమ్మింగ్ పూల్ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆక్వా స్విమ్మింగ్ పూల్ లో గంటపాటు ఆయన జలాసన ప్రదర్శన చేపడుతున్నారని తెలిపారు. ఇందుకు వైఎస్సార్సీపీ విజయనగరం నియోజకవర్గం, యువజన విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. నేటి తరానికి ముఖ్యంగా యువతకు స్విమ్మింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడమే లక్ష్యంగా కోలగట్ల ముందుకు వచ్చారని తెలిపారు. నగర అభివృద్ధి తో పాటు, క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు ఉపసభాపతి కోలగట్ల చూపుతున్న కృషికి యువజన, విద్యార్థులంతా హర్షం వ్యక్తం చేస్తున్నామని ప్రకటించారు. ఆరోజు ఉదయం 8.30 నుంచి సుమారు గంటపాటు ఏకధాటిగా జరిగే ఉపసభాపతి జలాసన ప్రదర్శనకు అందరూ ఆహ్వానితులేనని.. ప్రతి ఒక్కరూ తరలివచ్చి ఆయన చేస్తున్న ప్రయత్నానికి ప్రోత్సాహం అందించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువజన, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

టీడిపి బస్సుయాత్రలో నేతలు,అభిమానులు పాల్గొనండి

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం నియోజక వర్గంలోని సీతానగరం మండలంలో సోమ వారం ప్రారంభమయ్యే టిడిపి బస్సు యాత్రలో మండలంలోని టిడిపి నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు రౌతు వేణు గోపాలనాయుడులు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సాల హరిగోపాల్ ఇంటివద్ద టీడీపీ నాయకులు సమావేశమై బస్సుయాత్ర గూర్చి మాట్లాడారు. మండలంలోని లచ్చయ్యపేట వద్ద ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగార పరిశీలన, దీనిపై రైతులతో చర్చ ఉంటుంది తెలిపారు.అనంతరం సీతానగరం సువర్ణముఖి నదిపై నిల్చిన వంతెన నిర్మాణపనులు పరిశీలన చేస్తారని తెలిపారు. బస్సుయాత్రలో రాష్ట్ర నేతలు, ఉత్తరాంధ్ర నేతలతోపాటు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల టీడీపీ నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సాల హరిగోపాల్, తేరేజమ్మగరికయ్య, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, వాకాడ పారినాయుడు, బొత్స వెంకటనాయుడు, దాసరి సింహాచలం, వంజరాపు గుంప స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వారంతా లచ్చయ్యపేట వెళ్లి మీటింగు స్థలంను పరిశీలించారు.

గ్రీన్ అంబాసిడర్లుకు వేతనాలు కోసం రాస్తారోకో



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గ్రామాల్లో చెత్తాచెదారాన్ని సేకరించి చెత్త సంపద కేంద్రాలకు చెత్తను తరలించే గ్రీన్ అంబాసిడర్లుకు గత తొమ్మిది నెలలుగా వేతనాలు ఇవ్వాలని కోరుతూ స్తానిక హనుమాన్ కూడలి వద్ద రాస్తా రోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల హరిత రాయబారుల సంఘం నాయకుడు గౌరు, సిటూ నాయకుడు గవర వెంకట రమణ, సీపీఎం నేత రెడ్డి ఈశ్వరరావు ఆద్వర్యంలో హరితరాయబారులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వేతనాలు ఇవ్వక కుటుంబాన్ని పోషించే స్తోమతలేక శుక్రవారం రామభద్రపురం మండలం ఆరికతోట హరితరాయబారి మామిడి గౌరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తెలిపారు.పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా అధికారులు ఇచ్చినఅదేశాలు మండల అధికారులు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రీన్ అంబాసిడర్లుకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పలుగ్రామాల హరిత రాయబారులు పాల్గొన్నారు.

పెదఖండేపల్లిలో పర్యటించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

పార్టీ బలోపేతంపై నాయకులను కలిసి చర్చలు, దిశానిర్దేశం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం, మినీ మేనిఫెస్టో ప్రజలకు చేరవేయట కొరకు శృంగవరపుకోట మండలం పెదకండేపల్లి గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ శనివారం పర్యటించారు. గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మతల ఎర్రినాయుడు (మాజీ ఎంపీటీసీ), తానవరపు దేముడు, మజ్జి అప్పారావు, దారపురెడ్డి ఎర్రిబాబు, గంజి గంగునాయుడు, ఇతర నాయకులును శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, తెలుగు దేశం రాష్ట్ర పార్టీ కార్యదర్శి గొంప క్రిష్ణ కలుసుకున్నారు. ఈ సందర్భంగా గొంప మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయిలో అధికారం చేపట్టాలని, చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని, అదేవిధంగా నియోజకవర్గంలో టీడీపీని మునుపటి వలె పటిష్టంగా తయారు చేస్తూ అధికారం లోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. దానికోసం మనమంతా క్షేత్ర స్థాయిలో కష్టపడి చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి.. ప్రజలు మన్ననలు పొందాలని నాయ కులకు తెలియజేశారు. రానున్న రోజుల్లో మీ అనుభవాలు, సలహాలు, సూచనలతో టీడీపీ పార్టీ అభివృద్ధికి, నియోజకవర్గంలో గెలుపుకు మీ అందరూ కీలకపాత్ర వహించి ముందుకు సాగాలని కోరారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మినీ మేనిఫెస్టోలో భాగమైన ఆరు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దానికోసం అందరూ కృషి చేయాలని క్రిష్ణ సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (మండల పార్టీ కార్యదర్శి), ఆడారి రమేష్ (మాజీ ఎంపీటీసీ), మండా త్రినాథ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), మాది బోయిన మంగరాజు (ఎస్.కోట మాజీ వార్డ్ మెంబర్), ఇందుకూరి శ్రీనిరాజు (రాజీపేట సీనియర్ నాయకులు), ఎర్రినాయుడు దండుపాటి (వెంకటరమణపేట) తదితరులు ఉన్నారు.

డిసిఎంఎస్ లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం : బడుగు, బలహీన వర్గాల పక్షపాతి, రైతు పక్షపాతి అయిన దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజలకు అందించిన సేవలు అనిర్వచనీయమని ఉమ్మడి విజయనగరం సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్)చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. శనివారం స్వర్గీయ రాజశేఖర రెడ్డి 74వ జయంతి సందర్భంగా డిసిఎంఎస్ కార్యాలయ ఆవరణంలో, ఆ మహనీయునికి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించారు. అనంతరం అవనాపు భావన, మాట్లాడుతూ మహానాయకుడు రాజశేఖర రెడ్డి తెలుగు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని, అనేక సంక్షేమ పథకాలను పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. రాజశేఖర రెడ్డి స్వతగా వైద్యులు కావడంతో విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించారని,108 వంటి అద్భుతాన్ని ఆవిష్కరించారని అన్నారు. అలాగే అన్నదాతల కష్టాన్ని గుర్తించి, వారికి సేవలు అందిస్తూ రైతు పక్షపాతి అయ్యారని అన్నారు. అందుకే ఆయన పుట్టినరోజునే రైతు దినోత్సవంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించి, రైతులకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి అంటేనే సంక్షేమం గుర్తుకు వస్తుందని అన్నారు. ఆ మహనీయుని తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యారన్నారు. కార్యక్రమంలో జీ.కృష్ణంరాజు, శ్రీనివాస రాజు,మద్దిల అప్పలనాయుడు, యర్రంశెట్టి రఘు, ముని లక్ష్మణ రావు, ఏర్నింటి నర్సింగరావు, సంపత్ ఈశ్వర రాజు, వంక అప్పలరాజు, సుంకర విజయ్, కాళ్ళ ప్రకాష్, యువజన విభాగం నాయకులు ఖాదర్, వంకర శ్యామ్, జామి విశ్వనాథ్, మనోజ్ రెడ్డి, రాజేష్, హేమంత్, జస్ప్రీత్, ఇజాజ్, డీసీఎంఎస్ సిబ్బంది, వైఎస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మన పార్లమెంట్ పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రతిష్టాత్మకమైన భారత పార్లమెంట్ విశేషాలపైన, లోక్‌సభ, రాజ్యసభల గురించి ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలపైన తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన మన పార్లమెంట్ అనే పుస్తకాన్ని శనివారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖామాత్యులు బొత్స సత్యన్నారాయణ ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. 1921లో అప్పటి పార్లమెంట్ శంకుస్థాపన నుండి 2023 మే 28వ తేదీన ప్రస్తుత పార్లమెంట్ ఆవిర్భావం వరకు గల అనేక విశేషాలతో పుస్తకం బాగుందని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతపార్టీ రాష్ట్ర నాయకులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూర జగ్గారావు, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో సాలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా కష్టపడి పనిచేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మండల టీడీపీ మాజీ అధ్యక్షులు పెంట తిరుపతిరావు అన్నారు. అమరావతిలో పార్టీ కార్యాలయంలో ఆయన్ను కలసి మాట్లాడారు. ప్రస్తుతం నియోజకవర్గ పరిస్థితిపై వివరించామన్నారు. ఇన్ఛార్జి ఏకపక్ష నిర్ణయాలతో సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు మాజీ ఎమ్మెల్యే బంజ్‌దేవ్ సైతం బాధని దిగమింగుకుని ఉంటున్నారని అన్నారు. ఇకపై పార్టీ బలోపేతం దిశగా అందరూ కలసికట్టుగా పని చేసి వైసీపీ వ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని ఆదేశించినట్లు చెప్పారు. అనంతరం భాజాపా స్టేట్ ఎస్.టి మోర్చా కార్యదర్శి మరియు పాలకొండ బీజేపీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి నాయకులు తిరుపతిరావు సమక్షంలో పార్టీలోకి చేరారు.

108లో పసవించిన గిరిజన మహిళ..

తల్లీ బిడ్డా క్షేమం, ఎస్.కోట ఏరియా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని ఎన్.ఆర్.పురం పంచాయతీ చిమిడివలస గ్రామానికి చెందిన గాలిపర్తి సన్యాసమ్మ(24) అనే నెలలు నిండిన గర్భిణీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయమై 108 వాహన పైలట్ ఎం.ఎస్.ఎన్. మూర్తి, ఈఎంటీ జి.మౌనిక తెలిపిన వివరాలు ప్రకారం.. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు గిరిజన గర్భిణీ సన్యాసమ్మ ప్రసవ నొప్పులతో బాధపడుతున్నట్లు కాల్ రావడంతో వెంటనే ఎస్.కోట నుండి చిమిడివలస గ్రామానికి చేరుకుని ఆమెను తీసుకుని వస్తుండగా కాశీపట్నం వద్ద గర్భిణీకి నొప్పులు అధికం కావడంతో రోడ్డు పక్కన 108 వాహనం నిలిపి వైద్యుల సూచనలు మేరకు సపర్యలు చేయగా ఉదయం 6.20 గంటలకు పండంటి ఆడబిడ్డ జన్మించింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని, సన్యాసమ్మ రెండవ కాన్పు అని, వెంటనే ఎస్.కోటలోని ఏరియా ఆసుపత్రికి తరలించి వారిని చేర్పించామని తెలిపారు. ఎస్.కోట 108 వాహన సిబ్బందితో ఆసుపత్రి అంబులెన్స్ స్టాఫ్ ఉన్నారు.

నవధాన్యాలతో భూమిలో పోషక విలువలు పెరుగుతాయి

విశాలాంధ్ర-గరివిడి: మండలంలో గెద్దపువలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ముందుగా నవధాన్యాలు 30 రకాలు విత్తనాలు భూమిలో వేయడం వలన 30 రకాల పోషకాలు భూమికి అంది భూమి సారవంతం అవుతుంది ప్రధాన పంటలో ఎటువంటి యూరియా డిఏపి రైతు వాడకుండా తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ పద్దతిలో ఈ విధంగా చేయడం వల్ల భూమి సారవంతం అవుతుందంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు మరియు వరి వేసే ముందు బీజామృతం తో విత్తన శుద్ధి చేసి వరి నారు వేయడం వలన భూమి నుంచి విత్తనం నుంచి వచ్చిన తెగుళ్ల చీడపీడను అరికట్టవచ్చు అంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుప్ప నాగమణి గారు రైతులందరికీ తెలిపారు మరియు దుర్గాసి గౌరీ గారు చీడి పైడితల్లి గారు రౌతు మహాలక్ష్మి గారు రౌతు సూర్యకాంతం గారు వరి సామూహికంగా బీజమృతం విత్తన శుద్ధిచేసి వరి వేయడం జరిగింది ఇదే విధంగా. మొక్కజొన్నలో కూడా విత్తన శుద్ధి చేసి వేయడం వల్ల బాగా మొలకెత్తితేయని రైతులకి చెప్పడం జరిగింది లైన్ షోయింగ్ పద్ధతిలో వేయించడం జరిగింది మొక్కజొన్న గట్టులు పైన బంతి, కంది, చిక్కుడు బెండ పెట్టడం వల్ల కత్తెర పురుగు యొక్క ఉధృతను తగ్గించవచ్చు అంటూ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు మరియు మొక్కజొన్న లో కలుపు నివారణ కొరకు మధ్య మధ్యలో గోంగూర, తోటకూర, పెసలు, మినుములు వేయడం వలన కలుపు నివారిస్తుంది. మరియు దాని ద్వారా అంతర పంటల ద్వారా రైతుకు ఆదాయం పొందవచ్చు. అంటూ రైతులకు వివరించారు కడగల ఉమా గారు లైన్ షోయింగ్ పద్ధతిలో మొక్కజొన్న వేయించడం జరిగింది తుమ్మగంటి శ్యామల కూడా ఇదే విధానములో వేయించడం జరిగింది. రైతులందరూ కూడా ఈ పద్ధతులు పాటించి ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో చేయడం వలన అదనపు ఆదాయమే కాకుండా భూసార అభివృద్ధిని పెంపొందించుకోవచ్చు. అంటూ ప్రకృతి వ్యవసాయ ఆహార పదార్థాలు తినడం వల్ల ఆరోగ్యాలు మెరుగుపడు తుందంటూ తుమ్మగంటి సుశీల గారు తెలిపారు. ఇదేవిధంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతు తక్కువ ఖర్చు తో వ్యవసాయం సులువుగా చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ప్రకృతి వ్యవసాయసిబ్బంది కుప్ప నాగమణి, ఐసీఆర్పి తుమ్మగంటి సుశీల, రైతులు పాల్గొన్నారు.

పోలీసులు బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పాటూరు గ్రామం నుండి బొద్దాం జంక్షన్ వరకు వల్లంపూడి పోలీసులు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బైక్ పై ర్యాలీ నిర్వహించారు. ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వల్లంపూడి ఎస్సై కే.రాజేష్ మాట్లాడుతూ వాహన ప్రమాదాల వలన గాయపడిన వ్యక్తులు మృత్యువాత పడడంతో ఎన్నో కుటుంబాలు వారు అనాధలుగా మారుతున్నారన్నారు. దీనిని గుర్తించి ప్రతి వాహన దారు హెల్మెట్ ధరించి ప్రయాణాలు సాగించాలన్నారు.

వాడవాడలా వై.యస్.ఆర్. 74వ జయంతి వేడుకలు

ప్రజలగుండెల్లో రాజన్న : జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం: ప్రజల గుండెల్లో కొలువైన వ్యక్తి, పేదల ఆశాదీపం దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కొనియాడారు. శనివారం స్థానిక బస్టాండ్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహా నికి స్థానిక నేతలతో కలిపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో పేదల కోసం ఏ ముఖ్యమంత్రి ఆలోచించిన విధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల కోసం వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ పథకం పెట్టి ఎన్నో జీవితాలకు ప్రాణ బిక్ష ప్రసాదించిన వ్యక్తి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడే వ్యక్తులకు వైద్య నిమిత్తం తరలించాలన్నా ఉద్దేశ్యంతో 108 వాహనాలు ఏర్పాటు చేసిన మహా నేత అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయసాధన కోసం పనిచేస్తున్న తనయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల వెంకట్రావు తాడ్డి వేణుగోపాలరావు, ఎస్ వెంకట రమణ రాజు, వైఎం పి. పి హరిబాబు, టీ పాపయ్యమ్మ, బి. నరేష్ కుమార్ చందక చిరంజీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరం, బూర్జ, గాదెలవలస, పెదంకలం, నిడగల్లు, లచ్చయ్యపేట తదితర గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు సంధర్బంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మండల కేంద్రంలో జరిగే వేడుకల్లో మండలపార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, రాష్ట్ర ఎస్సీ కమీషన్ మెంబర్ ఎస్ జయమణి రామారావు, జే సి ఎస్ కన్వీనర్ యు.సురేష్, ఎంపీటీసీలుగౌరీ కిరణ్ కుమార్, కుసుమ కుమారి సూర్యనారాయణ, కో ఆపరేటివ్ ప్రెసిడెంట్ కూర్మారావు ఉప సర్పంచ్ అరవింద్ వైఎస్సార్సీపీ నాయకులు వెంకన్న, అప్పారావు, పిన్నింటి రామారావు, లంక రాములు తదితర అభిమానులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

శృంగవరపుకోట: మాజీ ముఖ్యమంత్రి దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సందర్భముగా ఎస్.కోట మండల కేంద్రంలో గల వృద్ధాశ్రమంలో వృద్ధులకు రొట్టెలు, పండ్లు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి, ఎస్.కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

మెంటాడ : మెంటాడ మండలంలో దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా పిట్టాడ, పేద చామలాపల్లి, కుంటినవలస గ్రామాల్లో శని వారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైయస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేకులను కట్ చేశారు. ఈ సందర్భంగా మెంటాడ ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, పెద్ద చామలాపల్లి మాజీ సర్పంచ్ బాయి అప్పారావు, పెద్ది రెడ్ల సూర్యనారాయణ తదితరులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగుజాడల్లో ఆయన కుమారుడు జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజల మన్ననలు పొందారని వారు కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ఆయన కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశములో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు జడ్పిటిసి ప్రతినిధి రత్నాకర్ నాయుడు సర్పంచ్ కాపారపు నాయుడు బాబు రెడ్డి రాజు అప్పల నాయుడు సర్పంచ్ సంఘం అధ్యక్షులు రేగిడి రాంబాబు కనిమెరక త్రినాథ్ రాయిపిల్లి రామారావు పాల్గొన్నారు.

దెంకాడ: మండలంలోని దెంకాడ గ్రామంలోని చాపల ఖానా వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పిఎసిఎస్ చైర్మన్ రోగలి కనక సింహాచలం ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికి ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావు వైసీపీ పిన్నింటి తమ్మునాయుడు హాజరైనారు ఈ సందర్భంగా వారు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు వైయస్సార్సీపీ కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేకు కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జనం గుండెల్లో ఇప్పటికీ బ్రతికే ఉన్నారని ప్రతి పేదవాడికి ఆయన మరువలేరని ఆరోగ్య శ్రీ అంటే గుర్తుకు వచ్చే మహనీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పతివాడ గౌరీ ఉపసర్పంచ్ ఆదినారాయణ పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు జే ఏ సీ ఎస్ కన్వీనర్ గౌరీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

దెంకాడ: మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగాదెంకాడ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావు వైసీపీ పిన్నింటి తమ్మునాయుడు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎందరోకో ప్రాణదాతగా నిలిచారని ఈరోజు ఆయన పుట్టినరోజు నిర్వహించటం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రొంగలి కనక సింహాచలం పిన తాడివాడ గ్రామ సర్పంచ్ ఎల్ లక్ష్మణరావు ఎంపీటీసీ విసినిగిరి అచ్చమ నాయుడు వివిధ గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు పాల్గొన్నారు.

పాచిపెంట : దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పాచిపెంట మరియు కోటికి పెంట గ్రామాలలో ఎంపీపీ బి ప్రమీల వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి డోల బాబ్జి సర్పంచ్ ఎజ్జాడ అప్పలనాయుడు పాచిపెంట వీరమనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పేదల పెన్నిధి, జన హృదయ నేత రాజశేఖర్ రెడ్డి కన్న కలలను తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నెరవేర్చారని అన్నారు. అనంతరం కోటికి పెంట సర్పంచ్ అప్పలనాయుడు వృద్ధులకు చీరలు, గొడుగులు, పళ్ళు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి పలువురు ఎంపీటీసీలు,సర్పంచులు, వైయస్సార్ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు హాజరయ్యారు.

విజయనగరం టౌన్ : దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74 వ జయంతి సందర్భంగా వైఎస్సార్ సిపి నాయకులు ఘన నివాళులర్పించారు. శనివారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం దగ్గర ఉన్న మహానేత వైఎస్ విగ్రహానికి నగరపార్టీ అధ్యక్షులు ఆశపు వేణు, 17వ డివి జన్ నాయకులు ముద్దాడ ఆదినారాయణ, నామాల సర్వేశ్వరరావు, కంటుబుక్త అరుణ కుమార్, సోమేశ్, పాపారావు, దాసరి శ్రీను, కోంద్రు చిన్నా, సూరిబాబు, ఒమ్మి ఈశ్వరరావు, కంటుబుక్త శ్రీను, ఖండవిల్లి పద్మ, ప్రియాంక, వార్డు నాయకులు, పెద్దలు, మహిళలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దత్తిరాజేరు : ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు రాజులరామచంద్రపురం గ్రామంలో ఉన్న విగ్రహానికి శనివారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని, ప్రతి ఇంట్లో గొప్ప గొప్ప చదువులు చదవాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పల నాయుడు, మిత్తిరెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వంగర: తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డని ఎంపీపీ సురేష్ ముఖర్జీ అన్నారు.శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ వర్ధంతి ని పురస్కరించుకొని వంగర బస్ స్టాండ్ అవరణలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలవేసిఘన నివాలర్పించారు. అనంతరం ఈ సందర్భగా ఆయన ప్రసంగిస్తూ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తని ఆయన కొనియాడారు. ఆయన హయాంలో ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్ తదితర సంక్షేమ పథకాలుప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచివ్యక్తి గా కొనియాడారు. రాజశేఖర్ రెడ్డివైఎస్సార్ విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి చూపించే వారన్నారు. గుల్బర్గాలో ఎం.ఆర్.మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తు న్నప్పుడే స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారని వివరించారు. కార్యక్ర మంలో వంగర సర్పంచ్, ఎంపీటీసీ.ప్రతినిధి కనగలపారినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఈ నాలుగేళ్లలో విజయనగరం రూపు రేఖలు మారాయి

శంకుస్థాపన మాసోత్సవ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి బొత్స

రూ.10.15 కోట్లతో 116 అభివృద్ధి పనులకు అంకురార్పణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతఈ నాలుగేళ్ల పాలనలో విజయనగరం జిల్లా కేంద్రం రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గతంలో ఎవరూ చేయలేనన్ని పనులు చేపట్టి నగరానికి నూతన శోభ తీసుకొచ్చామని గుర్తు చేశారు. అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి స్థాయి పట్టణీకరణకు అనేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులు, అధికారులు ప్రశంసనీయ పాత్ర పోషించారని కితాబిచ్చారు.రూ.10.15 కోట్ల అంచనాతో నగరంలో చేపట్టబోయే 116 పనులకు సంబంధించిన మాసోత్సవ శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఎం.ఆర్. కూడలి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. నగరంలో గత నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. తాజాగా రూ.10.15 కోట్లతో నగరంలో 116 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని.. నిరంతర ప్రక్రియ విధానంలో నెల రోజుల పాటు సంబంధిత పనులు జరుగుతాయని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ప్రధాన రహదారులు, వీధుల్లో ఉన్న రోడ్లు విస్తరిస్తామని చెప్పారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతిపాదించిన పనులు తొమ్మిది ఉన్నాయని వాటికి రూ.29.25 లక్షలు కేటాయించామని మంత్రి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.58 లక్షలు వెచ్చించి రెండు పనులు చేపడుతున్నామని వివరించారు. అలాగే భవన అభివృద్ధికి సబంధించి రూ.4.21 కోట్లతో 50 పనులు చేయనున్నామని పేర్కొన్నారు. సాధారణ నిధులు రూ.5.06 కోట్లతో మరొక 55 పనులు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పనులకు.. ఇవి తోడైతే విజయనగరం రూపు రేఖలు మరింత మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ అశోక్ గజపతి రాజుని ఉద్దేశించి పరోక్షంగా పలు విమర్శలు చేశారు. నిజం తెలుసుకొని మాట్లాడాలని.. హుందాతనం పాటించాలని హితవు పలికారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి దోచుకోవడమే తప్ప అభివృద్ధి ఊసేది...

విశాలాంధ్ర-రామభద్రపురం: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమయ్యారని టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బస్సులో కిమిడి నాగార్జున, బేబీ నాయన, తెంటూ లక్ష్మీ నాయుడు లు బృందం శనివారం రామభద్రపురం చేరుకుంది. స్థానిక టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు,ప్రజలలు, కిమిడి నాగార్జున, బేబీ నాయన టెంటు లక్ష్మునాయుడులు కు పూల మాలలతో ఘన స్వాగతం పలికారు. సాలూరు ఆటో జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో నాగార్జున, టీడీపీ బొబ్బిలి ఇన్చార్జి నాయకులు బేబీ నాయన మాట్లాడారు. అనంతరం వైకాపా నాయకులు పశువుల ఆస్పత్రి ఆవరణలో ఉన్న పాత తాసిల్దార్ కార్యాలయం ఆక్రమించుకున్న స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తారాపురం మండల ప్రాదేశిక సభ్యులు బెవరసునీత రామభద్రపురం మండలానికి ఒక జూనియర్ కళాశాల కావాలని, అలాగే వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కిమిడి నాగార్జునకు అందజేశారు.

10న పార్వతీపురం నియోజకవర్గంలో టీడీపీ బస్సుయాత్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం నియోజక వర్గంలో ఈనెల 10న టీడీపి బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌కు గ్యారంటీ చంద్రబాబు యాత్ర పేరిట నిర్వహించే బస్ యాత్ర సీతానగరం మండలంలోని లచ్చయ్యపేటవద్ద ప్రారంభం జరుగుతుందన్నారు.ముందుగా ఎన్ సీ ఎస్ చక్కెర కర్మాగారంవద్ద బహిరంగ సభ, రైతులతో ముఖాముఖి, ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారంలో నిలిపివేత అనంతరం పరిణామాలపై చర్చ, సువర్ణముఖి నదిపై నిర్మిస్తున్న వంతెన పనులు అసంపూర్తిగా ఉండటాన్ని పరిశీలన,పార్వతీపురం మండలంలోని ఎంఆర్ నగర్ వద్ద సాంకేతిక కళాశాల పరిశీలన, బొండపల్లి వద్ద జంఝావతి కాలువ పనులు పరిశీలన,పార్వతీపురం పట్టణంలో సి- కన్వెన్షన్ హాల్లో మీటింగు, టిడ్కో ఇళ్ల సందర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రటీడీపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు,పోలిట్ బ్యూరో సభ్యులు, ఉత్తరాంధ్ర టీడీపీ కీలకనేతలు, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల టీడిపినేతలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. నియోజక వర్గంలో జరిగే బస్ యాత్రను విజయవంతం చేయాలని కోరారు.

భవిష్యత్తుకి గ్యారెంటీ రథయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర -శృంగవరపుకోట: జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర విజయనగరం పార్లమెంటరీ పరిధిలో ఉన్న బొబ్బిలి నియోజకవర్గంలో శనివారం నిర్వహించారు. బస్సు యాత్రను కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ యాత్రలో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఇతర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి సర్వే చేయాలి

ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

విశాలాంధ్ర-దత్తిరాజేరు: కె కృష్ణాపురం, చౌదంతివలస గ్రామ సచివాలయంల లో శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమం గురించి గజపతినగరం శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు,, జెడ్పిటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, మిత్తి రెడ్డి రమేష్, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు సుమల శ్రీనివాసరావు, జె సి ఎస్ మండల కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

10 న వంగర తాసిల్దార్ ఆఫీస్ వద్ద వీఆర్ఏల ధర్నా

విశాలాంధ్ర-వంగర: విఆర్ఏ ల సమస్యల పై ఈ నెల 10న సోమవారం వంగర తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్లు విఆర్ ఏ ల సంఘ జిల్లా అధ్యక్షులు ఎజ్జల అప్పల స్వామి తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకులు సమస్యలు పరిష్కారం కోసం ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. శనివారం వంగరలో విలేకర్ల సమావేశంలో ఆయన వెల్లడించారు. 104 జీవో తెచ్చిపెట్టి గ్రామ రెవెన్యూ అధికారుల మోసం చేశారని ఆయన ఆరోపించారు. అలాగే జీవో నెంబర్ 14 తెచ్చిపెట్టి ఒక్కొక్క విఆర్ఏల దగ్గర 12000 చొప్పున రికవరీ చేయడం చాలా అన్యాయమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతం లో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రభుత్వం విఆర్ఏల పట్ల చిన్నచూపు చూస్తుందని మండిపడ్డారు. వీఆర్ఏ చనిపోతే 15 వేల రూపాయలు తో మట్టి ఖర్చులు ఇచ్చి ఈ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని అవేదన వ్యక్తం చేశారు. ఈ వంగర మండలంలో రెండు నెలల నుంచి జీతాలు లేక విఆర్ ఏ లు అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.వీటన్నింటి మీదను సోమవారం వంగరలో వీఆర్ఏలు తో సహా ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

వైయస్ఆర్ విగ్రహావిష్కరణ కు పెద్దఎత్తున తరలివెళ్ళిన అభిమానులు

విశాలాంధ్ర-సీతానగరం: పార్వతీపురం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే జోగారావు నేతృత్వంలో శనివారం జరిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మండలం నుండి పెద్దఎత్తున వైసీపీ ప్రజాప్రతినిదులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తరలి వెళ్ళినట్లు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు. ఎమ్మెల్యే జోగారావు ఆదేశాల, సూచనలు మేరకు మండలంనుండి 165ఆటోల ద్వారా జనాలు తరలివచ్చారన్నారు. దీంతోపాటు ద్విచక్ర వాహనాలు ద్వారా కూడా పెద్ద ఎత్తున వచ్చారని చెప్పారు.కార్యక్రమానికి నియోజక వర్గంలోని మూడు మండలాలనుండి దాదాపు తొమ్మిదివేల మంది పాల్గొనడం చూస్తే ఎమ్మెల్యే జోగారావు కష్టం, ప్రణాళిక స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పెద్దఎత్తున స్వచ్ఛందంగా అభిమానులు, కార్యకర్తలు తరలిరావడం గమనార్హమన్నారు.

దళితులకు అందిన నిత్యవసర సరుకులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

హర్షం వ్యక్తం చేస్తున్న వీలుపర్తి, వెల్దాం, దళితులు

నిత్యవసర సరుకులు అందిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-వేపాడ : ఇంటింటికీ రేషన్ సరఫరా అంటే ఇదేనా అనే శీర్షికతో శనివారం విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన వార్తకు స్పందించిన అధికారులు శనివారం ఉదయం 8గంటలకే వీలుపర్తి, వెల్దాం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీలో ఎస్సీలకు రేషన్ బియ్యం పంపిణీ చేసే వాహనంతో చేరుకొని దళితులకు బియ్యం, పంచదార, వంటి పౌరసరఫరాల సరుకులు అందజేశారు. నిత్యవసర సరుకులు పంపిణీలో దళితులపై వివక్ష చూపుతున్నారంటూ దళిత ప్రజలు వాపోయిన విషయమై విశాలాంధ్ర దినపత్రికలో కథనం రావడంతో జిల్లా అధికారులు మండల తహసీల్దార్ సివిల్ సప్లై ఉపతాహసిల్దార్ లకు ఆదేశించడంతో ఈ మేరకు తహసీల్దార్ ప్రసన్న కుమార్ సమక్షంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రమేష్, విఆర్ఓ మిరియాల ఈశ్వరరావులు, గ్రామానికి ఉదయాన్నే రేషన్ సరుకులు పంపిణీ వాహనంతో చేరుకొని నిత్యవసర సరుకులు అందించారు. దీంతో గ్రామానికి చెందిన దళితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల ఈ మాదిరిగానే నిరుపేదలైన దళిత,గిరిజన ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించాలని నిర్వాహకులను తహసీల్దార్ ప్రసన్నకుమార్ ఆదేశించారు.ఇందుకు ఏమాత్రం విరుద్ధంగా వ్యవహరించిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిన్న మొన్నటి వరకు నిత్యవసర వస్తువులను ముందుగా అగ్రవర్ణాల ప్రజలకు అందించిన ప్రజా పంపిణీ వాహన నిర్వాహకులు పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి నేడు ఉదయాన్నే గ్రామానికి చేరుకొని ముందుగా నిరుపేదలకు అందించడం ఆనందంగా ఉందని దళిత నాయకుడు గుమ్మాల రమణ అన్నారు. ఇంతవరకు ఏనాడు ముందుగా నిత్యవసరసరుకులు వాహన నిర్వాహకులు ఇచ్చేవారు కాదని గ్రామంలో అందరికీ అందించిన తరువాతే సరుకులు అందించే వారిని దీంతో బియ్యం కరువై పిల్లా, పాపలతో తిండికి ఇబ్బందులు పడే వారమని వాపోయారు.పత్రికలో వచ్చిన వార్త పుణ్య మాని అధికారులు స్పందించే దగ్గరుండి శనివారం సరుకులు పంపిణీ చేయించడంపై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విధంగా ప్రతినెలా ముందుగా నిరుపేదలకు అవసరమైన నిత్యవసర సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

వీలుపర్తి గ్రామానికి చెందిన దళిత నాయకుడు రమణ..

గతంలో సరుకులు ఇచ్చేందుకు వివక్ష చూపేవారు...

పత్రికల్లో వార్తలు వచ్చే వరకు నిత్యం సరుకులు ఎస్సీలకు అందించేందుకు వివక్షత చూపేవారని నిర్వాహకులు ఈ నెల ముందుగా ఎస్సీ కాలనీకి చేరుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడంతో నిరుపేదలు తిండి తినేందుకు ఇబ్బందులు లేకుండా పోయాయని సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ రమేష్ అన్నారు. నిత్య అవసరాల సరుకులు పంపిణీ చేసే వాహన నిర్వహకుడు బానాది నల్లబిల్లి వీలుపర్తి పంచాయతీలలో సరుకులు పంపిణీ చేయాల్సి ఉందని ప్రస్తుతం సరుకులు పంపిణీలో కొత్త మార్పులు చోటు చేసుకోవడం వలన సరుకులు పంపిణీ ఆలస్యం అవుతుందని ఈ విషయం లబ్ధిదారులు కూడా గమనించి వాహన నిర్వాహకులకు సహకరిస్తే నిత్యవసర సరుకులు లబ్ధిదారులకు సకాలంలో అందించడం జరుగుతుందని అన్నారు.

జగన్మోహన్ రెడ్డి ఎక్కడున్నావు....!

- లోచర్ల ఎత్తిపోతల పథకం చూడు...

-బస్సు యాత్రలో టీడీపీ నాయకుల ధ్వజం

విశాలాంధ్ర-తెర్లాం: టీడీపీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పూసపాటి. అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకట్రావు శనివారం విజయనగరం జిల్లా తెర్లా మండలంలో బస్సు యాత్రలో భాగంగా లోచర్లలో ఉన్న ఎత్తిపోతల పథకం శిలాఫలకం చూడవయ్యా..... పని జరగక ముందే ధ్వంసం చేసి నేలమట్టం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తేదీ13-02-2019 న 1641.58 లక్షల రూపాయల అంచనా విలువతో 1732 ఎకరాలకు సాగుకు తోటపల్లి కాలువపై నీరు మళ్లించుటకు ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తే దానిని పూర్తిగా విస్మరించి నిధులు మళ్లించి, శిలాఫలకాన్ని చేసిన ఘనత ఈ పరిపాలనలో జరుగుతుందని, నిర్మాణాల కట్టినవి కూల్చిన ఘనత మీదే అని ధ్వజమెత్తారు. శనివారం మండలంలో పెరుమాలి గ్రామం నుండి బొబ్బిలి నియోజకవర్గం ఇన్చార్జి బేబీ నాయన ఆధ్వర్యంలో బస్సు యాత్రలో భాగంగా రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం పలికి, బైక్ ర్యాలీగా లోచర్ల ఎత్తిపోతల పథకం కు వేసిన శిలాఫలకాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో బేబీ నాయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ నాయకులు, ఇంతవరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే దివంగత తెంటు జయప్రకాష్ ఆశయాలను కొనసాగిద్దామని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తెంటు. లక్ష్మం నాయుడు మాట్లాడుతూ మీ భవిష్యత్తుకు చంద్రన్న గ్యారెంటీ అనే కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలు ఆగిపోతాయని కార్యకర్తలను, ప్రజలను వైయస్సార్ పార్టీ కార్యకర్తలు బెదిరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున, ఎమ్మెల్సీ సంధ్యారాణి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సిఎం జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి.....

పంటల భీమా పంపిణీ లో ఉపముఖ్యమంత్రి రాజన్నదొర.

విశాలాంధ్ర-సాలూరు రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతి కావడంతో రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు.శనివారం వైయస్సార్ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ అధ్యక్షతన స్థానిక ఎఎంసి గోడౌన్ వద్ద జరిగిన పంటభీమా పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఉపముఖ్యమంత్రి రాజన్నదొర హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా రైతులకు రూ.6.59 కోట్ల రూపాయలు పంటభీమా మంజూరయ్యిందన్నారు.రాష్ట్రంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వం ఉందన్నారు.దేశంలో రైతులకు ఉచిత భీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని చెప్పారు.రైతులకు సౌకర్యార్థం నియోజకవర్గ స్థాయిలో అగ్రిలేబ్ లను ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు.అగ్రిలేబ్ ల వలన నకిలీ విత్తనాలు, ఎరువులబెడద రైతులకు ఉండదన్నారు.తెదేపా ప్రభుత్వ హయాంలో రైతులకు 3400 కోట్లు లబ్ది చేకూరిస్తే వైకాపా ప్రభుత్వం నాలుగేళ్లలో 7800 కోట్లు లబ్ది చేకూర్చిందని ప్రభుత్వ పాలనాతీరును కొనియాడారు. తెదేపా ప్రభుత్వ హయాంలో పంటలభీమా మూడేళ్లకొకసారి అందజేసేవారన్నారు.గతంలో రైతులకు పూర్తి స్థాయిలో ఋణమాఫీ చేయని చంద్రబాబు నేడు మరల మోసపూరిత హామీలను ప్రకటించి ప్రజల ముందుకు వస్తున్నారన్నారు.ప్రజలెవరూ చంద్రబాబు ను నమ్మే పరిస్థితిలో లేరన్నారు.అనంతరం ఎఎంసి యార్డ్ లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ అగ్రిలేబ్ ను ప్రారంభించారు.ఈ ల్యాబ్ వలన ఎరువులు,విత్తనాలలో నాణ్యతా లోపాలను గుర్తించేందుకు ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు జెసి గోవిందరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల.ఈశ్వరమ్మ, ఎంఎంసి ఛైర్‌పర్సన్ దండి.అనంతకుమారి, వైస్ ఎంపిపి రెడ్డి.సురేష్,మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జరజాపు.దీప్తి,వైకాపా సీనియర్ నాయకులు దండి.శ్రీను,డోల బాబ్జి,కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

వచ్చేది మనమే .... ఇచ్చేది మనమే... : కిమిడి

విశాలాంధ్ర-రేగిడి: వచ్చే సార్వత్ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, అర్హులైన బడుగు బలహీన వర్గాల వారందరికీ సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం అందిస్తుందని మాజీ విద్యా శాఖ మాత్యులు, కిమిడి కళా వెంకటరావు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి లు అన్నారు. శనివారం రాజం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం రేగిడి ఆమదాలవలస మండలంలోని ఇటీవల మరణించిన చిన్న శిర్లాం గ్రామానికి చెందిన టంకాల బుల్లి బాబు, అంబాడ వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లెంక గురు నాయుడు కుటుంబాలను వారు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ పైల వెంకటరమణ, శాసన కేశవ నాయుడు, టంకాల వెంకటేశం, రేగిడి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతుదినోత్సవ కార్యక్రమం

జిల్లా వ్యవసాయశాఖ జేడీ

విశాలాంధ్ర-పార్వతీపురం : రైతన్నల సంక్షేమంకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్నకృషి అభినందనీయమని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ రాబర్ట్ పాల్ తెలిపారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని రైతుదినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలిపారు జిల్లాలో సాలూరులో మొదటి ల్యాబ్ నేడు ప్రారంభించగా, మిగిలిన నియోజక వర్గాల్లో త్వరలోనే ప్రారంభం చేస్తామని చెప్పారు. వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం డాక్టర్ వైఎస్ఆర్ అగ్రిటెస్ట్ ల్యాబ్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలి పారు. ఆయనతో పాటు వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య లేకుండా చర్యలు

కురుపాం శాసన సభ్యురాలు పుష్ప శ్రీవాణి

విశాలాంధ్ర-కొమరాడ: కురుపాం నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామం లో ఎక్కడా కూడా త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అన్నారు. శనివారం కోటిపాము సర్పంచ్ సుంకర సుగుణ కలిసి గ్రామంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటిపాం గ్రామం లో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య ప్రభుత్వ చొరవతో 60 వేల లీటర్ల రక్షిత మంచినీటి ట్యాంకను పథకాన్ని మంజూరు చేశారు ప్రతి ఇంటింటికి కులాయిల ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించేం దుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ ఈ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇంటింటికి కుల ద్వారా దీర్ఘకాలి సమస్యకు వైసిపి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని అన్నారు. ప్రతిరోజు రెండు పూటలా ప్రజలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారంలో ఆదేశించారు. అనంతరం ఇటీవల కాలంలో నర్స్ పురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. అనుద్ర గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త పిట్ట నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వ తరపున అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీపీ శెట్టి శ్యామల, జడ్పిటిసి సభ్యులు ద్వారపురెడ్డి లక్ష్మి రెండవ వైస్ ఎంపీపీ నంగి రెడ్డి శరత్‌బాబు వైసీపీ మండల కన్వీనర్ జనార్ధన, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి హిమాంజలి నటన ప్రశంసనీయం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: చిన్నారి హిమాంజలి నటన ప్రశంస నీయమని పట్టణానికి చెందిన డ్యాన్స్ అకాడమీ నిర్వాహకుడు మున్నా మైకేల్ పేర్కొన్నారు. జీ తెలుగు ఛానల్ డ్రామా జూనియర్స్ సీజన్ సిక్స్ లో మూడు పతకాలను సాధించిన విజయనగరం చిన్నారి పి. హిమాంజలి ని మొన్నా డాన్స్ అకాడమీలో శని వారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా మున్నా మాట్లాడుతూ చిరుప్రాయంలోనే నటనలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి చిన్నారి హిమాంజలి విజయనగరానికి కీర్తిని తెచ్చిందని పేర్కొన్నారు. సినీ అగ్రనటులు బాబు మోహన్, జయప్రద వంటి వారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో వారి నుంచి ప్రశంసలు అందుకోవడం హర్షణీయమన్నారు. భవిష్యత్తులో హిమాంజలి అగ్ర నటిగా తయారవుతుందని, కళలకు కారణాచి ఆయన విజయనగరానికి మరింత కీర్తని తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హిమాంజలి తమ అకాడమీ విద్యార్థిని కావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో చిన్నారి హిమాంజలి తల్లిదండ్రులు రవిచంద్రరావు , పద్మజ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బానాది గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు.వల్లంపూడి ఎస్సై కె. రాజేష్, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని వీలుపర్తి గ్రామానికి చెందిన నక్కరాజు సురేష్ (32) బైక్ పై బల్లంకి గ్రామం నుంచి బానాది వైపు వస్తుండగా అదే సమయంలో బల్లంకి గ్రామానికి చెందిన కణితి అప్పారావు స్కూటీపై బానాది నుంచి బల్లంకి వెళ్తుండగా గుమ్మడి బంద గట్టుపై బలంగా ఢీకున్నాయి. ఈ ప్రమాదంలో నక్కరాజు సురేష్ కు తీవ్ర గాయాలు కాగా 108అంబులెన్సులో విశాఖ కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం 1గంట సమయంలో సురేష్ మృతి చెందగా వల్లంపూడి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.అలాగే మృతదేహనికి కేజీహెచ్ లో పోస్ట్ మార్టం నిర్వహించారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం



విశాలాంధ్ర-బెలగాం: కడుపు నొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఔట్ పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మండలం టొంకి గ్రామానికి చెందిన మాదాల పృథ్వీరాజ్ వ్యవసాయం చేసుకుంటూ ఉంటాడు. శనివారం విపరీతంగా కడుపునొప్పి రావడంతో కడుపునొప్పి భరించలేక ఇంట్లోవున్న వ్యవసాయానికి వాడగా ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనితో వాంతులు చేసుకుంటుండగా గమనించిన అతని తల్లి సీతారత్నం విషయాన్ని అడిగి తెలుసుకుని వెంటనే డోకిశీల పి.హెచ్.సికి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం నిమిత్తం 108 వాహనం ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఔట్ పోస్టు పోలీసులు వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు.

ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరపాలి

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో వ్యాపారస్తులు, ప్రజలకు అమ్మకాలు జరుపుతున్న నిత్యవసర సరుకులు ఆయిల్స్, సోప్స్, పౌడర్స్ ఎమ్మార్పీ ధరలకే అమ్మకాలు జరపాలని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ కే మధుసూదన్ రావు 16 మంది వ్యాపారస్తులకు శనివారం నోటీసులు జారీ చేశారు. వ్యాపారస్తులు లాబాప్యాక్స్ కోసం అడ్డదారుల్లో అధిక ధరలకు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే క్రిమినల్ కేసులు పెట్టించి షాపులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఒరిస్సా సరుకులను షాపుల్లో అమ్మకాలు జరపవద్దని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు.

జిల్లాకు చెందిన 324 మంది రైతులకు రూ.50.14 లక్షల పరిహారం అందజేత

ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం.. మరిన్ని చేస్తాం..

రైతు దినోత్సవ సభలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స



విశాలాంధ్ర-విజయనగరం : రాష్ట్రం లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని, వాటి ఫలితంగా ప్రతి రైతూ సంతోషంగా జీవిస్తున్నా దని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎప్పుడు ఏ కష్టమొచ్చినా అన్నదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని, వారికి అన్ని రకాల సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చామని.. సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు. రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ అనుబంధ శాఖలు శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి బొత్స ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం సభ నుంచి ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాకు చెందిన 324 మంది రైతులకు రూ.50,14,290 విలువ గల చెక్కును మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో తన కుమారుడైన జగన్ మోహన్ రెడ్డి ఆయనకు మించి పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయంగా పేర్కొనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వెలకట్టలేని సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతు పెట్టేవాడిగా ఉండాలే గానీ.. చేయి పట్టేవాడిగా ఉండకూడదని వైఎస్సార్ అంటుండే వారని మంత్రి బొత్స గుర్తు చేశారు. తండ్రి మాటలను స్ఫూర్తిగా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ దిశగా పరిపాలన అందిస్తున్నారని రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. సకాలంలో రైతు భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తూ రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ క్రాపింగ్ విధానం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతుకూ ఆర్థిక పరమైన సాయం అందిస్తున్నామన్నారు. విజయనగరం జిల్లాకు సంబంధించి వ్యవసాయ రంగంలో ఇక్కడ తీసుకున్న చర్యల వల్ల మంచి ఫలితాలు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న ఉత్పత్తిలో అనూహ్యమైన పెరుగుదల కనిపించిందని.. రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరాయని అన్నారు. వరుణ దేవుడి దయ వల్ల వర్షాలు కూడా విస్తారంగా కురిసి దిగుబడి పెరుగుదలకు సహకరించాయని హర్షం వ్యక్తం చేశారు. మద్దతు ధర, ఉత్పత్తి సేకరణ విషయంలో ఎప్పటికప్పుడు రైతుకు తోడుగా ఉంటూ అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉన్నతమైన సేవలు రైతులకు అందిస్తామని మంత్రి బొత్స పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తున్నాయి...

ఆంధ్రప్రదేశ్‌లో అవలంబించే విధానాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాలు ఏపీ చూస్తున్నాయని మంత్రి బొత్స అన్నారు. దేశానికి ఒక మోడల్ పరిపాలన సాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని గుర్తు చేశారు. ఎన్నో పరిశోధన సంస్థలు ఇక్కడ విధానపరమైన అంశాలపై, పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీసీఎంఎస్ ఛైర్పర్సన్, అవనాపు భావన, డీసీసీబీ ప్రెసిడెంట్ చినరాము నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యచేసుకున్న గ్రీన్ అంబాసిడర్ మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : ఆరికతోట గ్రామానికి చెందిన గ్రీన్ అంబాసిడర్ మామిడి గౌరీ 55 సం ఈనెల 7 న శుక్రవారం ఉదయం పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడు. ఈయన జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శవ పంచనామ జరిపి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ సురేంద్రనాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ పనులపరిశీలన

విశాలాంధ్ర-జామి : మండలంలోని చింతాడ, జాగరం, అలమండ, వెన్నె పంచాయతీల్లో జరుగుతున్న స్వమిత్వ కార్యక్రమంలో భాగంగా గ్రౌండ్ ట్రూతింగ్ పనులను జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకి సంబంధించి రోవర్లు అవసరమైతే తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఈవోపీఆర్డీ శ్రీదేవి, సచివాలయం సిబ్బంది, స్థానిక వెన్నె నాయకులు చలుమూరి సత్యరావు, తదితరులు పాల్గొన్నారు.